ఆంధ్రభూమి వివిధ వార్షికాంకము

ఆదివారం 28-7-1968

(గతవారం తరువాయి)

సీరియల్

పద్మప్రియ

రేపు మాత్రం అత్తయ్య మంచం దగ్గర కుర్చీలో కూర్చుని, ఆమెను పరీక్షించి నందు, మాకుల గురించి, ఆమె ఆరోగ్యం గురించి మాట్లాడుతోంది, పద్మ మాత్రం వెంటనే పని మనిషిని పిలిచి, అత్తయ్య మంచం చుట్టూవున్న పండ్ల తొక్కలు, గ్లాసులు అన్ని తీయించి, లోపల నీళ్లతో హాలంతా తుడిపించి ఇల్లంతా ఒక్కపూటకే అల్లికలోలేనంగా తయారయింది. అప్పుడే మామయ్య ఆఫీసుకు వెళ్లి పోయారు. మోహన్ బాబు బడికి వెళ్లే ప్రయత్నంలో వున్నాడు. లేటుపోతోందని కంగారుపడుతున్నాడు పద్మ గబగబా బాబుకి తలదువ్వి, బట్టలు తొడిగి, పుస్తకాలు చేతికందిచ్చి, గేటు దాకా సాగనంపివచ్చింది మోహన్ బాబు "థ్యాంక్యూ! సిస్టర్" అని నవ్వాడు. ఇవాబుగా "థాంక్యూ" అని కొంటెగా చెప్పి నవ్వుకుటూ పద్మలోనికి వస్తూ మేడపైకి చూసింది సుధాకర్ వరండాలోంచి క్రిందకు చూస్తున్నాడు. ఆప్రయత్నంగా బాలుగ్లాసు కలుసుకున్నాయి; అప్రస్తుత మధుర భావాలను వేళాంచలాలతో ముచ్చటించుకున్నాయి. సుధాకర్ దృష్టిలో ఏదో మెరిసినట్లు పద్మ కనిపించింది; చిరునగవు అతని పెదవులమీద చాట్యాయి చేసింది ఆమె నిజంగా పద్మగా తెలుసుకున్నట్లు నిశ్చలంగా. ఏదోగుర్తించినట్లుచూశాడు పద్మ నడక అతనికి బాగా గుర్తువుంది. పద్మ లోపలికి వచ్చింది; మరుక్షణానికే వంటావిడ పికమ్మగారి గొంతుక భోజనానికి లేచ్చున్నాని పిలుపు వినిపించింది సుధాకర్ భోజనానికి వచ్చాడు; పద్మ మేడపైకి వెళ్లి, వెంకన్నచేత మేడంతా శుభ్రం చేయించింది.

సుధాకర్ భోజనానంతరం, అమ్మ దగ్గరకు వెళ్లి కూర్చున్నాడు. అప్పటి వరకు చిందరవందరగావున్న ఇల్లంతా పరిపాటిగా నీటుగా తయారయింది. గచ్చు పలకలు అద్దంలా నగ, తళా మెరుస్తోంది; నీజానికి ఇంతపనితనంలేదే! ఆమె కాకపోతేచ్చు! తన ప్రమతమో! [illegible] ఆ [illegible] ఇకపై ఏనభాటో పద్మ భాటో [illegible] లభించాయి? ఈ తర్కనభర్గన ప్రశ్నల వివరాన్ని అయోమయ గా కన్పించి [illegible] జనింపజేశాయి.

[illegible] పద్మని అత్తయ్య భోజనం [illegible] మని బలవంతంచేయగా, ఇద్దరు [illegible] నం చేశారు. కొంతసేపుండి రేఖ [illegible] పోయి ది పద్మ అత్తయ్యకు ఏదో [illegible] చదివి వినిపిమా జాలసేవ చేస్తోంది మామయ్య ఆరోజున మూడుగంటలకే ఆఫీసు నుండి వచ్చారు. మామయ్య గారు హారన్ వినగానే వెంకన్న గేటు వైపు పరుగెత్తి, తెరచాడు పద్మ కుర్చీలోంచిలేచి వినయంగా నిలబడింది.

మామయ్యవస్తూనే "ఓహో! రోజా, ఆ! వచ్చావా అమ్మా! నీవు లేనిదే ఒక్క క్షణ కూడా మాకు తోచదు. మాకు చదోడువాదోడై నావు అల్ల ఇల్ల ఇప్పుడు కళకళలాడుతోంది! ఏమైనా అయిన ఇంటిపిల్ల అనబడు తూనే వుంటాయి." అన్నారు చిరునవ్వుతో.

పద్మ మామయ్యకు కాఫీ తెచ్చి యిచ్చింది; అత్తయ్యకు పండురసం తీసి ఇచ్చింది; "బాబుకు కాఫీ ఎలాగిస్తాడు? వెంకన్న వున్నాడేవుండి ఎట్లా వెళ్లాడు. అ

తతో పట్టుకొన్నాడు చేయి విడలి చుకుటూ రు కోప, నటినూ "నేను పద్మను. కాదు రోజాను! మీ అమ్మగారి సేవ కొచ్చిన రోజాను" అందిపద్మ ఆమె మృదువైన చేయి కొంచెం ఎర్ర పడి ది. ఆమె ముఖ పద్మం ఉత్తేజితమై కేవరిం చిం ది. "పద్మ! నిజం చెప్పు! నీవు ముమ్మాటికీ పద్మవే! బాగా బాగా తల్పు! నీ వెల్లాగ వచ్చావు ఇక్కడికి నమ్మ చేపక చెప్పు పద్మా! చెప్పవూ?

భావాతి రేకంలో నిజాన్ని మరుగు పరచలేక "పద్మ కండ్లలో నీళ్లు తిరిగాయి "బాబా" అన్నది "బాబా! ఎంతి చిక్కిపోయావ్? " జాలిగా అడిగి ది. "బాబు! పద్మా! నా పద్మ కళ్లకి వేసు చిక్కాను నా పద్మ నాకు దక్కింది!

"నిశ్శబ్దం పరిశీలించి, పరిశీలించి నా వె ప్రి హృదయం కృషించి, కృంగిన మాట నిజ! కాని ఆత్మబలం పట్టుదల పడలలేదు!"

ఆ మధుర క్షణంలోనం ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న పద్మ కు కంఠం రుద్ధమై మాటలు పెకలలేదు. సుధ హృదయంలో ఆనందతరంగాలుపొంగి, నిండినిశాకిన్ట్ల యింది. వికసిత కుసుమాలమకరందా స్వాదనానుభూతిని పొందుతున్నాడు సుధ! కట్టలు, తెగిన ఆనందం అతడిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

నిగ్గుతెరలుచీల్చుకొని ఆవేదనాపూరిత హృదయంతో "నన్ను ఎల్లాగ గుర్తిం చావు; బాబా!" అంది పద్మ.

పద్మ అధరాలనుండి వెలువడిన 'బాబా' అనే రెండుక్షరాలలో, నిల్లి డే కృతమైన అవ్యాజప్రేమ. చమురు. మధురిమ మధుని మత్రి ముగ్ధుడిని చేశాయి. పరవశం చెదాడు.

"నా పద్మని, ఎక్కడ ఏ రూపంలో వున్నా నేను పసిగట్టగలను."

"బాబా! ఇ ద ం కా అత్తయ్యకు చెప్పకు! మామయ్యకు కూడా తెలియ కూడదు! తెలుస్తే ఏమనుకుంటారు? నేను ఎలాగైనా నా బాన్నగారిని ఒప్పిస్తాను. నీకు అర్థాంగినైన పద్మగా ఈ ఇంట్లో మధుపరశాలతో బసుకు బట్టలతో ఈయింటికి వస్తాను " ఆవేశానందాలతో పద్మ మాట్లాడలేకపోతున్నది.

ఇంతలో మోహన్ బాబు "రోజా" అని పిలిచాడు. అశ్రుతగా పద్మమేడ మీదనుండికిందకుదిగివచ్చింది. వచ్చావా? బాబూ!" అటూఆప్యాయంగా మోహన్ ని దగ్గరకుతీసుకొని, పాలు బిస్కట్లు ఇచ్చింది. అని అరగించి, మోహన్ ఆట లాడుకుందుకు పరుగెత్తాడు.

"అమ్మాయిరోజా" అటూఅత్తయ్య పిలుపు వినవచ్చింది. రోజా వేగిరం అత్తయ్య మంచం దగ్గరచేరింది.

"రోజా లేకపోతేమా బతుకు ఎల్లాగో చూడు! ఆ మోహన్ గాడికి. బాగోడవే అక్కర్లేదు! అబ్బా! రోజాచెట్టుకిముళ్ళు వుంటాయిగాని, వాటివల్ల గులాబీలకు ఏబాధా లేదు! రోజానిచూస్తుంటే నాకు బాధగావుంది."

పద్మ అఇట్లో తిరుగుతుంటే నడ యాడుతుంటే, అందరి హృదయాలకు ఎంతో ఆనందంగా వుంది. వికసించిన మల్లెలు, పంచెంగలగు జాలి పు మనసా నలు తేలుతున్నట్లు పరిమళ భరితంగా అవాతావరణం అనిపించేది.

ఆరోజు రావుగారు ఇంటికి వచ్చేసరికి ఆఫీసురూము అంతా సవరింపబడి శాబుక్పు క్రమపద్ధతిలో అ మర్చ బడి వున్నాయి, టేబిల్ అంతా శుభ్రంగా, నీటుగా వుంది: ఫైల్సు తేదీవారిగా ఒక దానిపై మరొకటి చక్కగా పర్చబొని వున్నాయి. అదంతాచూసి, సంతృప్తిగా రావుగారు వారి మనసులో "ఇల్లాంటి కోడలు; లేదు ఎంతో బాగుండును" అను కున్నారు. రోజులు గడుస్తున్న కొలది. అత్తయ్య ఆరోగ్యపరిస్థితి ఏమంతతృప్తి కరంగా కనిపించడంలేదు! లేచి తిరగడం లేదు. కాని. ఇంట్లో అన్ని పనులు "రోజా" ధర్మమాఅంటూ యథాబిధిగా జరిగిపోతున్నాయి. ఆమె ఇంట్లో అంద రికీ తలలో బాబుకలా బసోయింది.

సుధాకర్ కి మేనరికం పెండ్లి. తెదిం దని తెల్పి ఎందరో పిల్లనిస్తామని. కట్నాలు, కానుకలు, ఆడంబరపుడు లాంఛనాలు ఘనంగా యిచ్చి అచ్చట్లు ముచ్చట్లు తీరుస్తామని చాటుకుని కూర్చున్నారు. ఎన్నో పెళ్లి సంబంధాలు వస్తున్నాయి, వచ్చిన వారందరికి సమా ధానం చెప్పి పంపిచే పరికి తల ప్రాణం తోక కొస్తుంది ఏ ఒక్క సంబంధాని కైనా సుధాకర్ అంగీకరించడం లేదు. దీనికి తోడు తల్లి ఆరోగ్య స్థితి దిన దినం ఆత్యంత కల్లి చడం వల్ల. సుధ మన స్సుకి ఏమీ స్థిమితం లేదని కొందరు భావి చారు

రోజా నామాంతరవేళలో నడుగా సేవలు చేస్తూన్న "పద్మ" లేనిదె నిమిషం కూడా గడవదు. ప్రతిక లేను! ఆ అమ్మా యిని. భగవంతుడు జాలోసమే పంపాడు అనుకు టుంది అత్తయ్య! ఆమె సేవా తత్పరత, సమత సౌజన్యం ఆ ఇంట్లో అందరి హృదయాల్లోనూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకోగల్గి ది! పద్మ ఇక రెండు మూడురోజులలోతనఇంటికి వెళ్లక తప్పదు. మామయ్య ఇంటిని, ప్రియతమ అత్తయ్యని, తన జీవిత సర్వస్వంలా భావిని. తనంటే అమాయకంగా బోలెడు ప్రేమతో చూచేముద్దు మోహనని ముఖ్య స్నేహిత రేఖని విరందరిని విడచి వెళ్లడానికి పద్మకి కాళ్లు ఆడటం లేదు! అలుకొని పోయిన అమల రాలను పరిచిత స్థలాన్నిఆదరణని వదలి వెళ్ళిపోవాలి అంటేనే తోబాధగా వుంది!

ఇహ తన ఇంటివద్ద. తన్ని చూడనిదే ఒక్క క్షణ కూడా వుండలేని బాన్నని. తన హృదయ లో హృదయైన అత్తయ్య తన్ని చేరి. పాణాలకి ప్రాణమైన అమ్మని విడచి కే పుకి వచ్చి చాలా రోజులైంది తమ ఎన్.సి.సి క్యాంపు నుండి ఇంటికి తిరిగి వెళ్ళకపోతే అమ్మా బాన్నా ఏమైపోతారో అని మనస్సు ఇంటిపై పుమమత అంతా బాన, అత్తయ్యలవైపు లాగుతున్నాయి. ఈ మానసిక సంఘర్షణకు లోనై పద్మ మనస్సు పరివరివిధాల మదన పడింది తమ సుధ బాబని ఒక్క సారి కళ్ళారా చూసింది. మనసారా ప్రేమ నవస్సినివలె పూజించింది, అత్మ స శుద్ధితో హృదయాన్ని అర్పించింది: బాబతో అర్థాంగిగా జీవయాత్ర చేయాలని హార్దికంగా, ప్రగాఢంగా కాంక్షిం చింది!

తమ పద్మ అని పరిశోధించి, గ్రహించిన బాబ హృదిలో ముల్లు గుచ్చుకున్నట్లవుతు ది. తామ గనక వెళ్ళిపోతే తలవని తలంపుగా కలుముకొన్న యువ హృదయాలకు శాశ్వాతకంగా ఎడబాటు తప్పదు! అత్తయ్య ఆరోగ్యం బాగా లేదు! డాక్టరుగారు పెదవివిరిచి, రహస్యంగా ఆమె పరిస్థితి రోజుల మీదో, కొన్ని వారాలమీదో వున్నట్టు దెప్పారు. తమ వెళ్ళిపోతే, మంచంపట్టిన అత్తయ్యకు సేవలు, నవర్యలు చేయవలసిన బాధ్యత అ బా బాన్ని ఒక్కడిమీదే పడుతుంది. బాబ తలపు పెట్టివచ్చాడు. ఇంక మామయ్యకు కోర్టుపని, లాబాదేవిలు, పార్టీల విషయంలో తెరివి వుండదు

ఆరోజున అత్తయ్యతో నెమ్మదిగా తమ పూరికి వెళ్ళి, అమ్మని, బాన్నని,

(మిగతా 4వ పేజీలో)

"ఎందుకమ్మా! అంతడబ్బు ఖర్చుతో అదీరిలు? మన మేం [illegible] ఖాదీ ఖాద్దరమా?..." ఇంతా ఏదోఅ బోయి ఎల్లిముందు లోకి సూటిగాచూడలేక తల ది చుకున్నాడు రవి. కళ్ళవెంట నీళ్ళు కారుతూ అనేతనంగా నిలబడిన ఎలిని చూడలేక లోపలికి వెళ్ళిపోయాడు

రవి...తనరవేనా ఇలా మాటాడింది? నిన్న మొన్నటి పిల్లగదా అని కోడలు ఎన్ని మాటాడినా ఉపేక్షించాను కాని... రవి... ఇలామాట్లాడితే... ఏం? నా కోడలికి చీరలు చేసుకోనివ్వటం తప్పా? వాడి

కథానిక

పెళ్ళాని కేగా? ఎన్నడూ ఎదురు మాట్లాడని రవిమాటలకు కాదు మాతృహృదయం తల్లడిల్లి దక్షళ్ళవెంటనీళ్ళు రాపాతగా కారుతుండగా గదిలోకివెళ్ళి పడుకుంది ఇది నా మాతృత్వానికే సమ్మెటు పెటు అబ్బ ఎ మాట అన్నావురా? రవి! ఇదివే యేళ్ళక్రితం నీవు నన్నే మనిడిగావు? నీకు ... నేను ఏమి చేస్తాను. గత లోకి వెళ్ళి చామెమనస్సు

* * *

ఒకరోజు పిల్లలందరూ చేరి వేపచెట్టు క్రింద కూర్చుని ఆడుకొంటున్నారు అటల్లో పేచీలువచ్చి కీచులాడుకొన్నారు. అ దులో రవికి రాజుకు జాగారోపాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకున్నారు మధ్య మధ్య తిట్టుకూడా వచ్చాయి రాజుకు మరీఉగ్రోపం వాడిపోట్లో ఏ మాట దాగదు. మాటలలో మనసులను ఎలా బాధపెట్టాలో వాడికి బాగాతెలుసు

"నీవు అనలుపుట్టగానే మీ అమ్మను చంపావు. నీకు అసలు అమ్మేలేదు" వెక్కిరిస్తూ అన్నాడు రాజు

"ఏమన్నావురా? నాకు అమ్మలేదంటావా? నీకేలేదు" అటూ రవి ఎదురు తిరిగాడు.

"మహా పిరికి తెలిసినట్టు మీఅమ్మ మా అమ్మకు చెపుతుంటేనాన్నామళే మీఅమ్మ చనిపోతే మీపిన్నిని వెళ్ళిచేసుకున్నా డట. మీనాన్నగారు నీకు తలియకుండ అమ్మఅని చెప్పారుకదే నీకు అమ్మలేదులే అటూ వెక్కిరిస్తూ తూలిగల్లే పారి పోయాడు రాజు.

ఈమాటలు వింటూనే రవి తెల్లగా పాలిపోయాడు. మనిషి నిలువెల్ల నణికి పోతున్నాడు నాకు అమ్మలేదా? లేదా? మరి... అమ్మ... అ మ్మ నా దా? వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. అమ్మవద్దకు వెళ్ళదామా అనుకున్నాడు. కాని వాకు అమె అమ్మకాదుగా పిన్ని అంటాడే రాజు మరికెను ఎవరివద్దను వెళాలి అమ్మ... ఎక్కడున్నావమ్మా... అమ్మా అమ్మా... అంటూఅక్కడే ప్రాదవడుస్తు కూలబడిపోయాడు

"రవీ! ఎం దు కు ఏడుస్తావు?" తన ప్రశ్నకు సమాధానం చెప్పక ఎటో మొహం పక్కకుతిప్పి అదోరకంగా తన వంకచూసి అమ్మా... అ టూ ఇ ంకా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు

ఆమాటతో తనతల తిరిగిపోయింది

"ఏమయి దిరవీ! అని తలను ఒడిలో నికి తీసుకుని బుజ్జగిస్తూ తను అడగింది

అమ్మకాదు. టాడే రాజు మరి పిన్ని అయితే యిలాతిడుకటు దా? అమ్మనే "డుగా నా ఏరంగతి; అని నిశ్చయిం చుకొని "నువు మాఅమ్మవుకావా?" పరికి లనగాచూస్తూ రవి అ గాడు

ఎవరనే తన ప్రాణంకన్నామిన్నగ చూసుకుటుందో వాడు ఈరోజు నీవు

పి. మంగమణి

అమ్మవుకావ టున్నాడు. "ఏమిటి భగవాన్" నాకేపరీక్ష నేను ఎ తో జాగ్రత్తగా పెంచుతున్నా పిడికెడుకువచ్చింది యీ అనుమానము. తన పిల్లలకంటే పిడికే ఎక్కువ ప్రాణంగా చూ స్తా నే? పిడిలో ఉంచిన్న ఎవరులేపారు? భగవాన్! ఏమిటినీలీల అలోచించి అలోచించి మెదడు వేడెక్కిపోయి ది తల తిరిగిపోతున్నది అలాగేలేచే తూలుతూ తూలుతూ ఎలాగోలాగ యి ంట్లోకి వెళ్ళి మంచముమీద పడిపోయింది.

"అమ్మా ఏమ యి ంది అమ్మా, నే చెప్పుడూ ఇలా అడుగనుఅమ్మా నామీద కోపమా. మాట్లాడవా? అటూ రవి వెనకాలేవచ్చాడు. కాని అంతలోనే అసలు స్పృహతప్పిపోయింది.

రవి భయంతో వణికిపోయాడు అమ్మ మాట్లాడదేమిటి? దీనికంతటికి కారణము రాజు. ఈసంగతి అంతా అమ్మకుచెపుతా ఇక ఎప్పుడూ రాజుతో స్నే హం చేయకూడదు. అని నిశ్చయించుకొని తండ్రివద్దకు పరుగుతీసాడు క్రింద కాళ్ళు మాడిపోతున్నవి. పైన వెళ్ళి మాడిపోతున్నది. ఇదేమి తనను లెక్కచేయక పోతున్నది,

"అమ్మ... అమ్మ... అమ్మఅలా అయి పోయి దేమిటి? ఇంకెప్పుడు ఆ విషయ అమ్మవద్ద తీసుకురాకూడదు. ఒకవేళ ఈఅమ్మకూడ చనిపోతే... అమ్మ ఇంకే మైనా వున్నదా? తన సు. చెల్లిళ్ళను ఎవరుచూసారు? తన అలకలన్నీ ఎవరు తీర్చుతారు? ఈ విషయం తెలుసుకుని నరికి కాళ్ళు గజగజలాడినవి ఇ ంకా పెగంగా నరికి తపాడు ఎలాగైతే తండ్రి ఆఫీసుకువెళ్ళాడు అప్పుడే అంచ మై మువలన అనదరూ బైటకొచ్చారు తండ్రి కాళ్ళుర్ చూడగానే 'బాబా' అటూ ఒక్కసారి పరిగెత్తాడు. ఆ పిలుపుతో వెనక్కి తిరిగిచూసాడు రవిముఖం ఎర్రగా కందగడ్డవలెనున్నది. చెమటలు కారిపోతున్నవి గజగజవణికిపోతున్నాడు

"ఏమయిందిబాబూ! అలా వున్నా వేమి టి! ఎ డలో నీవేడుకు వచ్చావు అన్నాడు.

"నాన్న! అమ్మ... అమ్మపడిపోయింది అటూ బావురుమన్నాడు.

"ఆ! ఎలాఅటూ ఖ గారుగా వెలవు చీటి! వానియిచ్చి రవితో టాక్సీమీద వెళ్ళిపోయాడు. దారిపొడుగునా రవి వెక్కి వెక్కి ఏడుస్తునే వున్నాడు.

"రాధా! అ టూ ఒక్కఉదుటున రాధ మంచముపద్ద కెళ్ళాడు. ముందు ముఖ మీద నీళ్ళచల్లాడు కొంచెము సేపటికి కళ్ళుతెరచి చుట్టూచూసింది. ఎంతో ఆదుర్దాతో భర్త తనకళ్ళలోకి చూస్తున్నాడు. చిక్కముఖ తో వుని పోయిన కళ్ళ తో ఇం కెప్పు డు నిన్ను అలా అనను అంటూ తల్లికళ్ళలోకి చూస్తున్నాడు. ఇంతకన్నా తనకు ఏమికావాలి అనుకొని తృప్తిగా కళ్లు మూసి పడుకున్నది.

ఏమయి దారోజున వాడన్నమాట. మెదడు మొద్దుబారి భారంగామారి ది. మమతలు పెంచుకున్నందుకు మంచి ఫలితమే ఎదురైంది. కడుపులో చెయి పెట్టి కెలికి నట్లయింది. బాంతిపచ్చేలావు కళ్ళ పిరట్లోకి బయలుదేరి ది. లేచిమెల్లగా రాధ పెరట్లోకి వెళుతుండగా అత ఎవరి తోనో చెపుతున్న మాటలు స్పష్టముగా వినవడుతున్నవి.

"అమ్మా..... అమ్మా..... అటూ ఎప్పుడూ ఆమెకూడ తిరుగుతూవుంటారు మా అత్తగారి సగలన్ని ఈమే కాజేసింది. మా వారి పంట అంతా కూడా బాడేసారు. అలావాడకుండావు కే మా ఆస్తి ఇప్పటికి ఎంత అయ్యేదో? అ తా కూతుర్లకు పెట్టి మా కే మో భాగీ

పెంచిన ప్రేమ

వెళ్ళి పోయిన్నది. ఇదేమి తనను లెక్కచేయక పోతున్నది,

"అమ్మ... అమ్మ... అమ్మఅలా అయి పోయి దేమిటి? ఇంకెప్పుడు ఆ విషయ అమ్మవద్ద తీసుకురాకూడదు. ఒకవేళ ఈఅమ్మకూడ చనిపోతే... అమ్మ ఇంకే మైనా వున్నదా? తన సు. చెల్లిళ్ళను ఎవరుచూసారు? తన అలకలన్నీ ఎవరు తీర్చుతారు? ఈ విషయం తెలుసుకుని నరికి కాళ్ళు గజగజలాడినవి ఇ ంకా పెగంగా నరికి తపాడు ఎలాగైతే తండ్రి ఆఫీసుకువెళ్ళాడు అప్పుడే అంచ మై మువలన అనదరూ బైటకొచ్చారు తండ్రి కాళ్ళుర్ చూడగానే 'బాబా' అటూ ఒక్కసారి పరిగెత్తాడు. ఆ పిలుపుతో వెనక్కి తిరిగిచూసాడు రవిముఖం ఎర్రగా కందగడ్డవలెనున్నది. చెమటలు కారిపోతున్నవి గజగజవణికిపోతున్నాడు

"ఏమయిందిబాబూ! అలా వున్నా వేమి టి! ఎ డలో నీవేడుకు వచ్చావు అన్నాడు.

"నాన్న! అమ్మ... అమ్మపడిపోయింది అటూ బావురుమన్నాడు.

"ఆ! ఎలాఅటూ ఖ గారుగా వెలవు చీటి! వానియిచ్చి రవితో టాక్సీమీద వెళ్ళిపోయాడు. దారిపొడుగునా రవి వెక్కి వెక్కి ఏడుస్తునే వున్నాడు.

"రాధా! అ టూ ఒక్కఉదుటున రాధ మంచముపద్ద కెళ్ళాడు. ముందు ముఖ మీద నీళ్ళచల్లాడు కొంచెము సేపటికి కళ్ళుతెరచి చుట్టూచూసింది. ఎంతో ఆదుర్దాతో భర్త తనకళ్ళలోకి చూస్తున్నాడు. చిక్కముఖ తో వుని పోయిన కళ్ళ తో ఇం కెప్పు డు నిన్ను అలా అనను అంటూ తల్లికళ్ళలోకి చూస్తున్నాడు. ఇంతకన్నా తనకు ఏమికావాలి అనుకొని తృప్తిగా కళ్లు మూసి పడుకున్నది.

ఏమయి దారోజున వాడన్నమాట. మెదడు మొద్దుబారి భారంగామారి ది. మమతలు పెంచుకున్నందుకు మంచి ఫలితమే ఎదురైంది. కడుపులో చెయి పెట్టి కెలికి నట్లయింది. బాంతిపచ్చేలావు కళ్ళ పిరట్లోకి బయలుదేరి ది. లేచిమెల్లగా రాధ పెరట్లోకి వెళుతుండగా అత ఎవరి తోనో చెపుతున్న మాటలు స్పష్టముగా వినవడుతున్నవి.

"అమ్మా..... అమ్మా..... అటూ ఎప్పుడూ ఆమెకూడ తిరుగుతూవుంటారు మా అత్తగారి సగలన్ని ఈమే కాజేసింది. మా వారి పంట అంతా కూడా బాడేసారు. అలావాడకుండావు కే మా ఆస్తి ఇప్పటికి ఎంత అయ్యేదో? అ తా కూతుర్లకు పెట్టి మా కే మో భాగీ

కృష్ణశాస్త్రి గారి వ్యక్తిత్వము, సాహిత్యము

"నా కెప్పుడూ చుట్టూ జనం ఉండాలి. మనిషంటే మహా ఇష్టం నాకు."

అని కృష్ణశాస్త్రి గారొక చోట వ్రాశారు. దుఃఖంతో ఏకాకిగా కంటికి కిరీట ధారియై కాళరాత్రి కనిపించే కృష్ణపక్షపు కృష్ణశాస్త్రి, నలుగురిని కూడదీసుకొని పరదాగా కబుర్లు చెబుతూ కాలక్షేపం చేసే నా నవిక కృష్ణశాస్త్రి ఈ ఇద్దరిలో వాటికి వేటికి ద్వితియుడె బలియుడని పద్మరాజుగారన్నారు, ఇది కృష్ణశాస్త్రి గారి వ్యక్తిత్వం. ఈ వ్యక్తిత్వ ద్వైవిధ్యమే ఆనాటి విషాద కృష్ణ పక్ష కవి కృష్ణశాస్త్రి గారిని నేటికీ ఇంకపోని కావ్యరసజ్ఞుల కవిగా, కథా నాటక కావ్య చిత్రకారి రచయితగా ఉన్నత స్థానంలో నిలబెడుతున్నది. కాలప్రవాహంలో కొట్టుకుపోకుండా వీరి సాహిత్య సృజన శక్తి ఎదురీది కాలాటికీ దృఢియ మవడానికి వారికి గల "మనిషంటే మహా ఇష్ట"మే కారణం.

"కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి–" ఇవి కృష్ణశాస్త్రి గారు మొదట్లో వ్రాసిన కవితలు. ఈ కవితలలో వారికళ్ళ క్తి, లోపాలు సమానంగా కనిపిస్తాయి. మనస్సునకదిల్చి 'అబ్బా' అనిపి పజేసే భావాల ప్రక్కప్రక్కనే ఊహాల తళుకులు, ప్రయత్న పూర్వకంగా అయోమయం చెయ్యబడిన అర్థాలు కనిపిస్తాయి. కాని ఈ హడావుడి అంతా ఆవాడు కృష్ణశాస్త్రిగారి కవిత్వానికి పుపాఠకులను ఆకర్షించడానికి చాలా తోడ్పడింది. కాని రామరాను కృష్ణశాస్త్రిగారు ఈ అస్పష్టతని నైచిత్రిని విడనాడి సరళ భావోల్బణాల కవితను వ్రాశారు.

కవితా రచనలో కృష్ణశాస్త్రిగారు భాషాడంబరానికి ప్రయత్నించరు. వారి శక్తిని భావనలో, ఊహలో, మాటలకూర్పులో చూపుతారు. పదములను మట్టుకు సుప్రసిద్ధమైనవి. కావ్యాలలో బహుప్రయుక్తములైనవి. వాటినే ఉపయోగించారు. అందుచేత వీరికవితలలో శ్రీశ్రీ విశ్వాదర్శ కవితల్లోలాగా భావ భావాన్ని పెక్కు చెట్టు నన్ను చూడండి అటూ ముందుకు త్రోసుకుపోదు, ఇది చాలా గొప్పగుణం.

"కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి" తర్వాత కృష్ణశాస్త్రిగారు ఎన్నో అద్భుతమైన కవిత ఎక్కువ వ్రాయలేదు. కాని లలిత సంగీతానికి అనువైన పాటలెన్నో వ్రాశారు. కృష్ణశాస్త్రిగారు వ్రాసిన ప్రతిపాటలోనూ వారి ప్రత్యేకత ద్యోతమవుతూఉంటుంది." ఎంత హాయి ఈ రేయినిండెనో..... "అన్నపాట ఎన్ని సార్లువిన్నా తనివితీరదు. సంగీతం, సాహిత్యం ఒక దానొకటిమించుకూ

వోస్యంకూడా, ఒక్కొక్కచోట పట్టశక్యం కానంత తీవ్రంగా కూడా ఉంటుంది వోస్యం. ఇట్లే నవ్వించి, అట్లే విషాదంలో ముంచుతూ ఉంటుంది వీరి వచనం.

కృష్ణశాస్త్రిగారు గొప్ప విమర్శకుడు కూడా. అయితే వీరి విమర్శశైలి, పాత్రపోషణ, రసం, ధ్వనిలాంటూ గకాను గతిక మైనతుణ్ణ పద్ధతిలో నడవదు. ఒక కవినిగూర్చి ఇంకొకకవి ఏమనుకొంటున్నాడో, ఏ అనుభూతిని పొందుతున్నాడో అది వీరి విమర్శ. "రవజ్జుని భావనలో శ్రీశ్రీ" అన్న రేడియో ప్రసంగం. "పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వము" అన్న వ్యాసం మొదలైనవి ఇటువంటివే. "పాతిక సంవత్సరాల తెలుగుకవిత్వము" అన్న వీరి దీర్ఘ విమర్శనవ్యాసం ఈ అర్థశతాబ్దిలోవెలువడిన ఉత్తమప్రామాణిక విమర్శలలో ఒకటని చెప్పడ లో అతిశయోక్తి కాదు.

కృష్ణశాస్త్రిగారు గొప్ప వక్త. "వీరి లిఖిత వచనం బాగుంటుంది. కాని ఉపన్యాసంలోని వచనం గొప్పగాఉంటుంది" అని పద్మరాజుగారు వ్రాశారు. గంటల తరబడిని భావావేశంతో, ఊహాల అల్లికలతో మధ్యమధ్య హాస్యంతో కృష్ణశాస్త్రిగారు ఉపన్యసిస్తూ ఉంటే. ఆ ఉపన్యాసాలునిని ఉండవలసిందే! అటువంటి కృష్ణశాస్త్రిగారి కంఠశాళం ఇప్పుడు మూగపోయింది, ఒకప్పుడు కృష్ణశాస్త్రిగారు బళ్ళారిమొదలు బరంపురందాకా కావ్యగానాలుపాడి ఆంధ్రదేశంలో కవిత్వాన్ని ఉద్యమంగా నడిపారు. అటువంటి కృష్ణశాస్త్రిగారు మూగపోవడం నిష్ఠురమైనదిగా. విధి వక్రతకి ప్రబల నిదర్శనం బోగభాగ్యాలు పోయి పన్ను కట్టలేక శ్రీశ్రీవాడు తెదులోపడడం వంటిది. అయినా ఈ కీడులో ఒక మేలు– వారిప్పుడేం మాట్లాడ వలసిన కాగితం మీద వ్రాస్తారు. ఆ విధంగా వారిని సర్గసుందర పంథాపణలు గాలిలో కలిసిపోకుండా లిఖితమై ఉంటున్నాయి.

వయస్సులో మనస్సును విస్తరింప జేసుకొని, అనుభూతిని పెంచుకొని వివిధ రచనలు చేసిన మనిషి, మనీషి కృష్ణశాస్త్రిగారు.

డాక్టరిహనుమంతరావు

ఉటూయీపాటలో భానుమతి కంఠంలో జీర ఈ పాట మనలో కలిగించే అనుభూతిని గాఢతరం చేసింది

వీరిభావచిత్రణలుఒక్కొక్కటిఒక్కొక్క గొప్ప కళాఖండం. కృష్ణశాస్త్రిగారు ఇవేవ్రాసి తక్కినవేవి వ్రాయకపోయినా, వీరిని గొప్ప రచయితగా నిల్పడానికి ఇవే చాలునని పిస్తుంది. వామటుకు "అప్పుడు బ్రతికి ఉంటే," "గుహుడు" వీటిలో అగ్రగణ్యములని తోస్తుంది.

"మనిక మనిక సంధి, ఉసురుసురనుగాలి, గంగ జాలిమోత, జెంగవలన డిల్లవ సవడవ. అల్లన నిలుచుండు బాగు హుండు పది గు పాలుగేండు."

అని సాయం సంధ్యా విషాద వేళలో గువాలని శోకమూ రిని మనకళ్ళముందు నిలుపుతారు. ఈపద్యంలో "గంగజాలిమోత" అన్నచోట "జా"ని చాలా పొడిగించి చదవాలని "దిల్లవడిన"అన్న చోట "ల్ల" మీద ఆన్ని చదవాలని అనిపిస్తుంది.

"బూట్ పాలిష్." "రిజాలా." అవ్వ తిరుణాళ్ళలో తప్పి పోయింది " "అ వ్వ బ స్సు ప్రయాణం" ఇవి మంచికథలు. కృష్ణశాస్త్రిగారి వచనంలో మాధుర్యం చక్కదనం, బరువు, తీక్షణత ఉన్నాయి. ఇవిశాక

ఇప్పుడు! కాల్గేట్ డెంటల్ క్రీమ్
సూపర్ సైజు
తో ఎక్కువ అదా చేయండి



కాల్గేట్‌తో రోజంతా చెడ్డ శ్వాసను నిరోధించండి
దంతక్షయాన్ని నివారించండి!

ఎందుకేతనంటే: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒక్కసారి రోజు సంతనే 95% కరకు శోధ మ్యాసక మరియు దంతక్షయ కారకులైన హానికర క్రిములు తొలగిపోవును.

కాల్గేట్ 10 మందిలో 7 గురు వైద్యులు పెంటనే అరికట్టడం మరియు కాల్గేట్ పద్ధతిలో భోజనానంతరం పళ్ళ తోమే కొనుట పళ్ళ దంతకావ్రక్షణతో మరియు ఎన్నడూ ఎదగనంత ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టుటని శాస్త్రపరీక్షలు నిరూపించాయి!

ఎంతో ఖర్చుని పిన్నరమెంటూ దుని కూడా—కాల్గేట్ పళ్ళ తోమే కోసం పిల్లలను బాగా అడ్డం.

సూచనకు, కాలా శ్వాసకు, రవళ తంతల కోసం...ప్రపంచంలోని ఏ ఒక్క ఇతర టూత్ పేస్టు కన్నా కాల్గేట్‌ని ఎక్కువ మంది వాడుతున్నారు



మీకు నొప్పిగా కావాలంటే, ఈ ప్రయోజనాలన్నింటినీ కాల్గేట్

దైవనిర్ణయం

స్టేషన్‌లోలో మూడేళ్ళబాబు ఆడుకుంటున్నాడు.

అంతలోనే "డాడీ...డాడీ...మమ్మీ బాబాలీ...మమ్మీబాబాలీ" అంటూ మారాము చేయసాగాడు.

"లోపలికి పదబాబూ బాయిబాబు పెడతాను" మాటమార్చాడు శంకరం.

"ఊహూ! మమ్మీబాబాలీ..." పెంకి పట్టు పట్టాడుబాబు.

ఓపికపట్టలేక రెండుదెబ్బలు వేశాడు శంకరం

భోల్లుమని ఏడ్చాడుబాబు.

పక్కింటి తాయారమ్మ బాబును బాల్కనీకి తీసుకువెళ్ళింది.

బాబును బొజ్జకి ఆపేక్షతో కుమిలి

కథానిక

పోతూ కుర్చీలో కూలబడ్డాడు. శంకరం "బాబూశంకర" తయారమ్మ పిలిచింది.

తలెత్తాడు శంకరం.

"పసివాడిని గాయపరిశావు. అశుభం కుశుభం ఎరుగని పసిబిడ్డ కనపించేదికాదని తెలిసినానోపం మారాము చేయటంపిల్లల కైనా. బాబుమ మత్యపెట్టడం ఇంకా కానిపని నీకాపెద్దవయసులేదు. బాబుకు అనరాగా. నీకుతోడుగా వుండే దుకు పుప్పు తప్పక రెండో పెళ్ళి చేయాలి, ఇంకరికి బాబుకోసమైనా పదో మేనువ్వా ముసే ధైర్యంనీకుంది. కాదనను, మేము మాత్రం ఎన్నాళ్ళని ఈపూళ్ళోవుటాం కాలయ్యగారికి బదిలీఅయ్యే సూచనలు న్నాయి. మేంవెళ్ళిపోతే బాబుమచూసే కెవరు...? బాబు బాగపెట్టుకోడూ...?" తెమర్చినకళ్ళను చీరకొంగుతో తుడుచు కుంది తాయారమ్మ.

"పిన్నిగారూ రెండో పెళ్ళిమాట మాత్రం ఎత్తొద్దు బాబుమాటుటాలా కాకే ఆర్థం కావటంలేదు. పదో మీ అండదండలో చల్లగా కాలం గడచి పోతోంది మీరువెళ్ళిపోతే...తరువాత పరిస్థితి నేనే వూహించలేకపోతున్నాను" బాధతో తలపట్టుకున్నాడు శంకరం.

"తల్లిలాంటిదాన్ని కాబట్టి చనువు తీసుకుని చెపుతున్నాను. ఎప్పటికీ మా కోరిక బాబుకు తల్లికావాలి. ఎలాగో తీరకపోతే బాబుకుగాయనరచినవాడవు నావు ఆలోచించుకో ఆ...అన్నట్టు బాబుకు అన్నంపెట్టే పడకోబెట్టామ శేచింతరువాత తీసుకువస్తాను" అంటూ వెళ్ళిపోయింది తాయారమ్మ.

బాబుకుతలికావాలి. నను రెండో పెళ్ళి చేసుకోవాలట. విధి ఏమిటేయ కున్నదో!

"రాధా...నీకు అన్యాయం చేయ లేను" స్వగతానికి కరుచుకు పోయాడు శంకరం గతాన్నిగలుచుకుంటూ.

* * *

తల్లి తండ్రులను పసివయస్సులోనే కోల్పోయిన శంకరం మేనమామ అండదండలతో పెరిగాడు శంకరంమీద అత శ్రద్ధచూపటంలో మేనమామకు స్వార్థం వుందనటంలో అతిశయోక్తి లేదు. శంకరం మేనమామకూతురు అందెగత్తె కాకపోయిన సామాన్యంగా వుంటుంది. తెలుపు కాకపోయిన రామనలాయగా వుంటుంది పొడుగుకాకపోయిన పెద్దగత పొట్టిగాదు. ఆ మే మ శంకరానికిచ్చి వివాహం చేయాలనేఆశ, ప్యార్థంవుండ టంలో తప్పులేదు.

రోజులు దొర్లిపోతున్నాయి శంకరం చకచక పెరిగి పెద్దవాడయిపోయాడు. మెట్రిక్ పరీక్ష ప్యారయ్యాడు ఉద్యోగ గతోపం తిరగనిపోటులేదు మేనమామ పంచన కూర్చుని తినితిరుగుతుంటే శంకరానికికూడా ఏదో తెలియని జెగపట్టుకుంది.

అనుకోనిసంఘటన జరిగిపోయింది ఒకరోజున

ఎక్కడెక్కడో వుద్యోగప్రయత్నం చేసిచేసి ఒక్కస్థానం దులో మంచున్నాడు శంకరం ఆచుట్టుప్రక్కల గ్రామాలు. టాక్సీలు అగలేలేకపోవడంవల్లకాలేలు ఇనం మరీఎక్కువయిపోతున్నారు. అతి కంతకు బస్సువచ్చింది. అప్పటిదాకా క్యూలోనున్న జనం ఒక్కసారిగా పుగాబోగయి గుడుకుటూ కుమ్ము కుంటూ బస్సులోకి జొరబడుతున్నారు.

"కాస్త్రాసీనులు విరుచుకుని. ఒక్క పాలాంచంపుకుని ఈబస్సులో ఎక్కగ పోతేనే" అనుకుని శంకరం వెక్కు తగాడు. బస్సుమెట్లగా సూసిపోయింది. జనం పల్చబడ్డారు

బస్సు కదిలినచోటే మెరుస్తూ కని పించింది శంకరానికి. నేరో పైకితిరాడు పర్సు. తెరచి చూశాడు. ఆరువందల రూపాయల దాకా డబ్బు ది. పర్సులో వున్న ఎడ్రసును పైకితీశాడు. "పద్మ నాభరావు, బి ఎం-పద్మనాభరావు ఎక్సు పోర్టు అండు ఇంపోర్టు కంపెనీ" అని ఉంది.

ఎంతటివాడి బుద్ధియినా ఆ పరిస్థి తిలో గతితప్పుతుంది ఎందుకనో శంకరం ఆ డబ్బును ఆశించే పరిస్థితిలో లేడు పర్సులోనున్న ఎడ్రసు చొటికి వెళ్ళ టము లో సాగిపోయాడు.

ఆరోజు పెద్ద పండుగ. చుట్టూ నిలు వెత్తు ప్రహారీగోడ. పెద్దఇనుపగేటు గేటును ఆనుకొని ఘూర్కా. జానుగా లోపలికిపోయే ప్రయత్నం విరమించు కుని కాగితం మీద ఎనపేరు ప్రాసి, పర్సులోవున్న ఎడ్రసు కార్డుపిపి ఘూర్కా కిచ్చాడు. పది నిముషాల తరువాత పిలుపు వచ్చింది. లోపలికి ఆడుగు పెట్టాడు శంకరం. భవనం మధ్యలో అర్థాలగదిలో పెద్దమనుషులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ద్వారానికున్న బటను నొక్కి "కమిన్" అనగ తో లోపలికి వెళ్ళాడు శంకరం. వెలుతూనే అక్కడున్న పెద్దమనుషుల దరికి నమ స్కరించాడు.

ప్రతి నమస్కారంచేసి "ఏం కావాలి" అన్నాడు. లావు గ్గా, కొద్దుగా, హుందాగా మెలితిరిగిన మీసాల వ్యక్తి.

"పద్మనాభరావుగారు ఎవరండి" అడుగుతూనే ప్రశ్నించాడు శంకరం.

"ఆయనే ఏం కావాలి" అన్నాడు మీసాల వ్యక్తి.

తేలులోంచి పర్సుతీసి "ఈపర్సు బస్సు స్టాండులో దొరికిందిసార్" అటూ అంది చ్చాడు.

"థాంక్యూ వెరీమచ్...థాంక్యూ డబ్బుపోతే పోయింది. అదులో వేరే ముఖ్యమైన కాగితాలు, చెక్కులు..." అటూ పర్సు తెరచి చూసుకొని అన్నీ భద్రంగా వుండటంతో హమ్మయ్య అను కున్నాడు,

"ఆరోజున కారు రిపేరులో వుంటే వెధవది బస్సులో వెళ్ళవలసి వచ్చింది. అబ్బబ్బ ఏంతోపిడి... ఏం జనం మేనర్స్ లెస్ బ్రూట్స్. పదోమంచివాడవు. నీకు దొరికింది కాబట్టి సరిపోయింది మరెవరి కైనా దొరికితేనో...? ఆ...ఐతే నీపేరే మిటి" అన్నాడు పద్మనాభరావు.

పేరు. వూరు నిరుద్యోగం వగైరా

కర్రా సోమశేఖరం

వివరాలన్నీ టయువచ్చింది కదా అని చెప్పేశాడు శంకరం.

"కూర్చుండి. ఒక్క నిముషం బయట వెయిట్ చెయ్యండి" అని ప్రక్కనవున్న వాళ్ళతో ఏదో చర్చించి మళ్ళీపిలిచాడు శంకరాన్ని.

"నీలోవున్న సంస్కారం, సభ్యత. ముఖ్యంగా నీకి నిజాయితీ మాకెం తో నచ్చాయి. నీ అభ్యర్థనరం లేకపోవ టగ్గర్లో నివున్న మా బ్రాంచిమేనేజరుగా నియమిస్తున్నాం. రెండు మూడురోజు లలో జాయినుకావచ్చు తీరం మూడు వ దలు. అన్ని వసతులువున్న క్వార్టరు అపిసుకు దగ్గరలోనే వుంది. దాంట్లో మీరుండవచ్చు. ఓ...కే? బై దిబై చెప్పు టం మరచాను. విళ్ళంతా మా పార్టనర్సు ఫలానా...ఫలానా" అని పరి చయం చెయ్యటంతో ఆరోజుముగిసింది.

ఉద్యోగంలో చేరాడు శంకరం. రెండు మూడు నెలలు దొర్లాయి. శంకరం అదృష్టమో, పద్మనాభరావు గారి అదృష్టమో బ్రాంచి వ్యాపారం రెండింతలయింది.

ఒకసారి పద్మనాభరావుగారు బ్రాంచి తనిఖీకి రావటంతటస్థించింది. బ్రాంచిలో పనులు అన్నీస్వయంగా దగ్గరుండి చేయి స్తున్న శంకరాన్ని చూచి మహానంద పడ్డాడు. వ్యాపారంరెండింతలుకావటం. లాభాలు ముమ్మరంగా రావటం, స్థానికంగా కూడా శంకరం పలుకుబడి పెర గటం, వీటన్నిటితో శంకరం అంటే ఏదో చెప్పలేని అభిమానం పెరిగిపోయింది. పద్మనాభరావుగారికి. శంకరంపూర్తిగా తనవాడుకావాలి. దానికలా ఒక్కటే మార్గం. తన కూతురు రాధను ఇచ్చి పెళ్ళిచెయ్యటం.

ఇష్టంఉన్నా లేకపోయినా పద్మను చేసుకుని మేనమామ ఋణంతీర్చుకోవా అనే నిర్ణయం నిర్ణయంగానే వుండి పోయింది శంకరం, రాధలకు వివాహా మయిపోయింది.

పద్మతో వివాహం కాకపోవటంతో మేనమామ ముదు తిరగలేకపోయాడు శంకరం. పెరేవూలో వున్న బ్రాంచికి బదిలీచేయమని అడగటమే తడవు లంకంత ఇలు కట్టించి అక్కడకు మకాం మార్చి వాడు శంకరం మామగారు.

శంకరం జీవితంలో మాతిబాధ్యాయం గ కాన్నిళ్ళలాగా మర్చిపోయాడు ఇప్పుడు తను ఒక కోటీశ్వరుడి అలుడు. బ్రాంచి మేనేజరు కావలసినంత ఇలుకు బడి. లంకంత ఇలు. ఇంటి ఇలాలు రాధ అందాలభరిణ. ఇంకేంకావాలి రాధాంటే శంకరానికి ప్రాణం. రాధలేని ఊణం యుగం. దానితోడు మామ గారిలు దగ్గర్లోనే వుండటంచే, వండ క్కనో పోయినో నెలకునాలుగురోజులు వచ్చిపోయటం అవాలుగు రోజులు పాలుగు యుగాలుగా గడిపేయటం పరిపాటయి పోయింది

రాధ ఇప్పుడు గర్భిణి నెలలు నిండు తున్నాయి

కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రోజులు. నెలలు రాధకు పడవనెల వచ్చింది ఒకశుభదినం పురిటినొప్పులు వగైరా ఎవరెవరో వచ్చారు. ఆరోజు నెలవు పెట్టి రాధకుపరిచర్యలు చేయటంలో స్వయంగా శంకరమే చూశాడు.

రాధ వెళ్ళిపోయింది మళ్ళీ అయిదు నెలలదాకారాదు. తలచుకొంటేభయ మేస్తోంది. ఇంతా అదోలా వుంద్ని ఏంచెయ్యటానికీతోచదు. వంటవాడిని పంపించారు మామగారు. వాడు పదిన వంట రాధ వంటలావుండదు. ఒకటి రెండుసార్లు స్వయంగా వంట ప్రయత్నం చేసాడు. చేతులు కాలాయి. విరమించు కున్నాడు.

రోజులు బరువుగా దొర్లుతున్నాయి. తొమ్మిదవ నెల వచ్చింది రాధకి.

పురిటిరోజులు నెలవుతీసుకుని బయలు దేరాడు గ్రామానికి శంకరం. బండిదిగు తూనే మొదటి ప్రశ్న రాధ గురించి.

నిన్న రాత్రి బాగా నొప్పులు వచ్చాయి హాస్పిటలులో జాయిను చేసాము మీరు కాలకృత్యాలు తీర్చు కోండి. కాసటిగమనేసి అలా వెళదాం" అన్నాడు పద్మనాభరావు.

శంకరం, పద్మనాభరావులు బయలు దేరారు. హాస్పిటలు దగ్గర శంకరాన్ని డ్రాపుచేసి కారుపేనికి వెళ్ళిపోతానని పద్మ నాభరావు వెళ్ళిపోయాడు.

మెటర్నిటీ వార్డువైపుకు వెళ్ళాడు లేడీడాక్టరు ఎదురుకావటంతో తనను పరిచయం చేసుకుని రాధనుగురించి ప్రశ్నించాడు.

"నొప్పులు బాగా వస్తున్నాయి ఇంకెంత ఇవ్వాలో. ఒకగంటలో పురుడు రావచ్చు" అటూ లోపలికి వెళ్ళి పోయి దిలోపలిమంచి మూలగు విని పిస్తున్నది.

"ఆ...అదిరాధే!...బా రాధ ఎంత బాధపడుతోందో పాపం పట్టుమనిబాస్త గట్టిపనిచెస్తేనే కందిపోయే రాధ" వూహించలేక పోతున్నాడు.

మళ్ళీమూలుగు మూలుగులు కుల్లాగ గుచ్చుకుంటున్నాయి శంకరానికి

పెద్ద పెట్టున బాధగా ఒక మూలుగు "అయ్యో బాధరాధేనేమో...ఏమ యిందో" అంటూ ఆటుఇటు పచార్లు చేయసాగాడు.

అయిదునిముషాలు గడచి ది,

శంకరంగారూ మీభార్య రాధ ప్రస వించింది. మగబిడ్డకు జన్మ దాలి రాధ క్షేమంగా కన్నుమూసింది మైకండో లెస్సెన్సీ టయు అండ్ బేబీ"

"డాక్టర్...!...?" వార్డు బద్ద లయేట్లా అరిచాడు.

"హా...హా...అధ్యేయపడకండి ఏదీ మనచేతుల్లోలేదు బదిలీయిం. అంతా విధి నియమం ప్రకారం జరగాల్సిందే. ఎంతో ప్రేమాభిమానాలతో చూచుకునే రాధ మీకుదూరం కావట. ఒక్కక్షణం ముందులేని బాబు నవ్వుతూ ఇప్పుడు మీకళ్ళ ముందుడడం.....ఏమిటో" అటూ సాగిపోయింది డాక్టరు.

* * *

కన్నీరు మున్నీరుగా కోటిన్నున్న శంకరం భుజ మీద ఎవరో చెయ్యివేసినట్లయి వెనక్కు తిరిగిచూశాడు.

"మీరా! మామగారూ! ఎంతసేప యిందివచ్చి"

"పదినిముషాలయింది, కాబేడి"

"బాబు పక్కింటివాళ్ళ దగ్గర వున్నాడు. తీసుకోసాను".

"అబ్బే అక్కర్లేదులే. పడుకున్నా డేమో. బాయవా శంకరం తండ్రిగా చెప్పుకున్నాను. రాధ చనిపోయిందనే పదహారేళ్ళు అల్లారుముద్దుగా పెంచిన మేమే ఆరాధను దిగ్రమింగుతూరోజులు వెళళోసుకు టున్నాం. కాని అప్పాయి పోయిందనాక్షణం నువ్వు. కాబు పడే బాధలు చూస్తూంటే గుండె తరుక్కు పోతోంది నిజోసం కాకపోయినా బాబు కోసం నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకోవాలి. రాధమీదుండె మక్కువారం రాధలేని లోటత నిన్ను బాగా గాయపరచింది. అని గతాన్ని తలచుకుంటూంటే విరి వాడి భవిష్యత్తు నీమీదుంటుంది రాధను కోల్పోయి వివాహం చేసిన ఎరువాత తెలి సింది మీ మేనమామ కూతురు పద్మ పెళ్ళికుందని పిలిచి దేదామనుకొనే వాడని. ఏదో పెద్దవాడిని కామాట కాదన లేక మీ వివాహానికి ఒప్పు కున్నాడు దేవుడు తనకాశాసి చేసాడు. అయిపోయిందేదో అయిపోయింది రాధ ఎంతో మీ మేనమామ కూతురు పద్మా అంటే. పద్మను ఇంకా వివాహం కాలే దని తెలిసింది. రాధ మనశ్శాంతికోసం. మళ్ళీ ఈ ఇలు నిండుకోవాలి శంకర లాడ అంటే పద్మను వివాహం చేసు కోవాలి. మీ మేనమామ బరువూ తీరు తుంది ఆఖరి మాటగా చెపుతున్నాను పద్మను వివాహం చేసుకో కావలసిన సంబంధ" అటూ పైమీద కండు వాలో కళ్ళుతుడుచుకున్నారు పద్మ నాభ రావు.

"మీ కోరికే అదైతే రాధ మన ళ్ళ కోసం బాబుకోసంతప్పకపద్మను చేసుకుంటాను అన్ని ఏర్పాట్లు చేయిం చండి" అటూ చరచర లోపలికి వెళ్ళి పోయాడు శంకరం.

నెల తిరక్కుండానే పద్మచేతుల్లో బాబు బాబుమ ముద్దాడుతూ పద్మ.

కన్నతల్లి రాధకు అమ్మా అని పిలి చుకునే అదృష్టం లేకపోయింది.

కన్నబిడ్డగా కాకపోయినా బాబు పద్మచేతుల్లో పెరిగి పెద్దవాడుకావాలని దైవనిర్ణయం కాలోలు అనుకున్నాడు శంకరం కాలాన్ని తోలుచూస్తూ.

కార్యదక్షుడు బ్రహ్మానందరెడ్డి

ఆంధ్రదేశ చరిత్రలో గుంటూరు మండలానికి ఒక విశిష్టమైన స్థానం ఉన్నది. ఆంధ్రసామ్రాజ్య సంస్థాపకులైన శాతవాహనులు గుంటూరు జిల్లాలోని ధాన్యకటకాన్ని రాజధానిగా చేసుకొని నాలుగున్నర శతాబ్దాల పాటు జాజ్వల్యమానంగా పరిపాలన సాగించారు శాతవాహన సామ్రాజ్యం పతనంకావడంతో ఈప్రాంతానికి ప్రభువులు ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకుని నాగార్జున కొండ దద్దగల విజయపురిని రాజధానిగా చేసుకొని అష్టకష్టాలపాటు రాజ్యపాలన కొనసాగించారు. ఆ తరువాత బాలాశాలానికి పల్నాటి వీరపుత్రులు, కొండవీటి ప్రభువులు ఆప్రతిహతంగా ఈమండలాన్ని పరిపాలించారు.

మన స్వాతంత్ర్య పోరాటంలో కూడా గుంటూరు జిల్లాదే అగ్రస్థానం. నేటి ఆంధ్రుల చరిత్రను రూపొందించిన యోధాగ్రేసరులెందరినో యీమండలం దేశానికి సమర్పించింది ఆంధ్రకేసరి ప్రకాశం, దేశభక్త కొండా వెంకటప్పయ్య, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, శ్రీఉన్నవ లక్ష్మీనారాయణ శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రివంటి అతిరథ మహాయోధులు పుట్టిన గడ్డ యిది. 1921లో జరిగిన చీరాల-పేరాల పన్ను నిరాకరణ ఉద్యమం దక్షిణాంధ్రలో స్వాతంత్ర్యపోరాటంలోనే ఒక ముఖ్యమైన మైలురాయి. అంతకు ముందు పన్నెండేళ్ళ క్రిందట జూలై నెల 28వ తేదీన గుంటూరు జిల్లాలోని నరసరావుపేట తాలూకాలో ఒకమారు మూలకు గ్రామమైన చిరుమామిళ్లలో గౌరవనీయమైన ఓయిటఒక బాలుడు జన్మించాడు. గుంటూరు జిల్లా అపూర్వ సాంప్రదాయాలకు ఆ బాలుడు వారసుడయ్యాడు. అయనే ఆతరువాతకాలంలో చరిత్రలో అత్యంత ప్రధానమైన కాలంలో తన వ్యక్తిత్వానికి రథసారథియై ఆంధ్ర ప్రజలను నడిపించిన నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చిన్న తనంలోనే తల్లిని కోల్పోయారు. ఆయన సోదరుడు స్వర్గీయ శ్రీ వెంకట రెడ్డి తన తమ్ముని కాలాగా కాపాడగా పెంచారు. తనసోదరుని ఉజ్జ్వలమైన భవిష్యత్తుపట్ల శ్రీ వెంకటరెడ్డికి ఎంతో విశ్వాసం వుండేది. ప్రతిభావంతుడైన శ్రీ బ్రహ్మానందరెడ్డి నులభగా ఉన్నత విద్యలూ చదివారు. న్యాయశాస్త్రం లో పట్టాపుచ్చుకున్నారు. కొంతకాలంపాటు న్యాయవాదవృత్తి చేపట్టారు. ప్రజ లకు లాయరుగా పేరుగడించారు, అయితే ఈ యువన్యాయవాది దృష్టిని రాజకీయరంగం ఆకర్షించింది.

ఈశతాబ్దిలోని కాలుగవ దశాబ్దిలో ఆంధ్రదేశపరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నారు. 1937 ఎన్నికలలో ఘనవిజయం సాధించడానికి నాందిగా మొదట జిల్లా బోర్డులను స్వాధీనంచేసు కోడానికి ఆయన పథకం వేశారు. ఈ దృష్టితో ఆయన యోగ్యులైన వ్యక్తులను ఎన్నికచేయడం ప్రారంభించారు. ఒంగోలు జిల్లా బోర్డు కొరకు ఆయన దృష్టి 27 సంవత్సరాల ప్రాయంగల శ్రీ బ్రహ్మానందరెడ్డిపై బడింది. యీ విధంగా రాజకీయాలలో ప్రవేశించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి మళ్ళీ వెనుదిరిగి చూడలేదు. అప్పుడు ఆంధ్రలో జిల్లా బోర్డు అధ్యక్షులందరిలోనూ పిన్న వయస్కులైన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ఓటు అధిక్యతతో ఎన్నికలోవిజయం పొందారు. అయినప్పటికీ ఆయన బోర్డు పరిపాలనను అత్యంత సామర్థ్యంతో నిర్వహించారు. అందరి ప్రశంసలు పొందారు.

దేశవ్యాప్తంగా ఆందోళన

1940 లో భారతదేశంలో స్వాతంత్ర్య సమరం తీవ్రస్థాయికి చేరుకున్నది 1941 సం॥ "క్విట్ ఇండియా" ఉద్యమం అనేక ప్రముఖ సంఘటనలకు వాదీ వాచకంపలికింది. గాంధీజీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా ప్రబలిన ఆందోళనలో యితరులతోపాటు శ్రీ రెడ్డి జైలు శిక్ష అనుభవించారు. అయన రాజమండ్రి నెల్లూరు, తంజావూరు జైళ్ళలో ఖైదీగా గడిపారు. ఈత్యాగం, బాధలు శ్రీ రెడ్డి వ్యక్తిత్వాన్ని మరింతగా పెంపొందించాయి.

1946లో అప్పటి మద్రాసు రాష్ట్ర శాసనసభకు తిరిగి ఎన్నికై 1962 వరకు శాసనసభ్యులుగాఉన్నారు. అరుసంవత్సరాల కాలంలో ఆయనలోని ప్రతిభ దశ దిశల వ్యాపించింది, కీర్తి కంటే పదుస్థాన ఆలోచనారళి, పలుకు పెలుకులు, సమరదృష్టి యివి ఆయనలో కోకొల్లు పార్లమెంటేరియనేగా విజయుడు కావడానికి అవిఉపకరించాయి.

ఆరోజులలో మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తరచుగా పటిష్ఠ వంతమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి వచ్చేది. శ్రీ రెడ్డి న్యాయవాదిగా గడించిన శ్రమశక్తిని, సమయస్ఫూర్తి అనుభవాలతో ప్రభుత్వ వాదనలను విజయ వంతంగా నిబ్బరంతో సమర్థించారు. ఆరంభంలో కలిగిన యీ అనుభవం తర్వాత సంవత్సరాలలో ఎంతగానో ఉపకరించి ప్రముఖస్థానానికి తీర్చిదిద్దాయి

1953 ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు అతర్వాత మూడు సంవత్సరాలకు రాష్ట్ర విస్తరణ ద్వారా స్వాతంత్ర్య యోధులకు నిర్బాణాత్మకమైన కృషిని చేపట్టడానికి చక్కటి అవకాశాన్ని కలిగించింది. 1956లో ఏర్పడిన మొట్ట మొదటి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానిక పరిపాలన, నీటిసరఫరా, డ్రైనేజీ, పట్టణ ప్రాణాళిక శాఖలను స్వీకరించారు. ఆయన నేతృత్వంలో స్థానిక పరిపాలన సంస్థలు మాతన శకాన్ని సంతరించుకున్నాయి. 1958 ఫిబ్రవరిలో శ్రీ తెన్నేటి విశ్వనాథరెడ్డి కేంద్రమంత్రిగా నియమితులైనందుకుగా ఆయన సంజీవరెడ్డి మంత్రి వర్గంనుండి రాజీనామా చేశారు. ఆనందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆర్థిక మంత్రిగా నియమితులైనారు.

ఆరు సంవత్సరాల పాటుఆర్థికశాఖా మాత్యులుగా వ్యవహరించారు. ఈ కాలంలో శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ఆర్థిక వనరుల పెంపుదలకు ఎంతగానో కృషిచేసారు. రాష్ట్ర ఆదాయం రు. 68కోట్లనుండి148కోట్లకు పెంచారు, ఆయన శాసనసభకు సమర్పించినబడ్జెటులన్నీ మిగులనే చూపాయి.

వేతనాలు, సిబ్బంది తగ్గింపు సంఘం అధ్యక్షులుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి, వాస్తవదృక్పథాన్ని అనుసరించి,ఆచరణ యోగ్యమైన సూచనలు చేశారు. 1959 మార్చిలో అప్పటి రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకట్రావుమృతిచెందారు. కాకార్యక్రమంగా జరిగిన శాఖల పునర్విభజనలో ప్రధానమైన ప్రణాళిక శాఖ శ్రీ బ్రహ్మానందరెడ్డికి అప్పగించబడింది.

మేలి ఘడియలు

1960 జనవరిలో సంజీవయ్య మంత్రిమండలి పదవీస్వీకారం చేసినప్పుడు నూతన పాలకవర్గంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆర్థికమంత్రిగా కొనసాగారు సహచరులకూ తోటి కార్యకర్తలకూ... బ్రహ్మానందరెడ్డిపై వున్న విశ్వాసానికి ఈ సంఘటన ఒక నిదర్శనం.1962పొరణ ఎన్నికల సందర్భంగా అతి ప్రధాన

(మిగతా 5 పేజీలో)

పద్మప్రియ

(8వ పేజీ తరువాయి)

చేలాయిని ఒక్కసారి చూసి వస్తానని చెప్పింది. ఆ మాట విన్న అత్తయ్యకు ఒక్కసారి గుండె ఆగినంత పనిఅయింది. కళ్ళు చెమ్మగిలివాయి.

వాళ్ళెంచి మామయ్య "రోజా" అని పిలిచి "చూడమ్మా! అత్తయ్య నడిగి కాళాలు తీసుకుని. మేడమీద బీరువా లోంచి ఒక వందరూపాయలు తీసుకొని రా" అని ఆదేశించారు. పద్మ, మోహన్‌ని పాయంగా తీసుకొని, పైకి వెళ్ళి బీరువా తాళంతెరచి రూపాయలు లెక్కపెడుతోంది! ఆసమయంలో సుధాకర్ రావు ఆటువచ్చాడు "ఓహో! ఈ కుంటూరోళ్ళకు ఇంత పెద్దవచ్చిందే! కన్నకొడుకు కైనా లేని స్వతంత్రం" అటూ హాస్యంగా నవ్వాడు.

పద్మ చిన్నగా నవ్వుకొని, బీరువాకు తాళంవేసి డబ్బు చేతో పట్టుకొని మేడ దిగి కాకపోతున్న సమయంలో సుధ అడబ్బు తీసుకొని మోహన్ చేతికిచ్చి నాన్నగారికిచ్చియ్యమని పంపించాడు. మోహన్ పరుగు పరుగున వెళ్ళి అడబ్బు తండ్రికిచ్చాడు. "రోజా ఏది?" అత్తయ్య తాతమ్మ ప్రశ్నించగా. "మేడ మీద అన్నయ్యతో ఏదో మాట్లాడుతోంది" అని సనిగాడు మోహన్.

ఆమాట విన్న తాతమ్మ మనమ్మ తృప్తిని వెలిపుచ్చింది. "పోనీ సుధ. ఈ రోజానన్నా పెళ్ళాడడానికి ఒప్పుకుంటే బాగుండును! వివాహం చేయడానికి ఎవరి అభ్యంతరం వుండదు, ఎల్లాగో అలాగున తమ ఉండగా, తన కళ్ళలో సుధ వివాహమహోత్సవం చూడాలి! తన బాధ్యతలన్నీ ఆ అమ్మాయికే అప్పగించాలి" అని ఊహాగానం చేసింది.

పద్మ ఇక్కడకు ఎలావచ్చినదీ, ఎందుకు వచ్చినదీ, అన్ని విషయాలు తన్మయత్వంతోకూడా చెప్పమని పద్మని, సుధాకర్ నిలదీసి అడిగాడు.

"ఇది సమయం కాదు" అని పద్మ ఎంతవారించినా ఊరుకోలేదు, ఆఖరికి తప్పనిసరిగా జరిగిన కథ అంతా పూస గుచ్చినట్లు చెప్పడం మొదలెట్టింది

"బంధువుల చెప్పుడు మాటలతో నాన్న మనసు విరిగిపోయింది; ఎటు నిర్ణయం తీసుకుంటుకే. మనసు నిలకడలేక ఊగిసలాడుతోంది ఇటు తెల్లెలిని నిన్ను కూడా దూరం చేసుకోలేక, అటు వారు లోభించిన దుర్బోధనల, అసత్య ప్రచారములను విశ్వసించలేక, నమ్మలేక, మంచు పట్టినట్టు పనిఅయింది. నన్ను ఎలాగైనా చదువు సంధ్యలు లేని ఓ పల్లెటూరి పైతుకి, డబ్బు ఆసిఅపే ఎర చూపించి, కట్టి పెట్టాలని కొందరు దుర్బోధనలు విశ్వప్రయత్నంచేస్తున్నారు. నాన్నని అత్తయ్యని వేరుచేసి, ఇద్దరికీ కడుమనున్న ప్రేమానుబంధాన్ని తెంచి హరింపజేయాలని వారిఉద్దేశం! ఎలాగో అలాగ బి.ఎ. పూర్తిఅయినవే నాకు వివాహం జరియాలని ప్రయత్నం జరుగుతున్నది." నాన్నని తమతో కూడా కట్టుకోవాలని వారి కుయుక్తి లక్ష్యం! సంబంధాలున్నవే నాకుఎవ్వరినీ చూడటం ఇష్టంలేదని నాన్నకు తెల్పినా నాన్న వారి చేతి మాటలకు మంత్రముగ్ధుడై లొంగిపోయాడు! గడగిరెద్దు మాదిరి పోయాడనటే నమ్ము! అమ్మమాట ఏమీ సాగదు: ఇల్లాంటి పరిస్థితిలో,మా కాలేజీ ఎక్సర్షన్, ఎన్. సి. సి. శిబిరాలు వచ్చాయి. అదే భగవంతుడు నాకు చేసిన సహాయం అనుకుని, నాన్నని ఎంతో ప్రతిమాలాను సంధానిని నాన్న నిరాకరించాడు. నాన్నకు ఉత్తరం వ్రాసి పెట్టాను. ఎక్సర్షన్‌కు వెళ్ళడానికి నిశ్చయించుకున్నాను: పెన్‌లో సిరా అయిపోయింది. ఇంకు కొరకు నాన్న టేబిల్ దగ్గరకు వెళ్ళాను; టేబిల్ మీద ఒక కవరు కనబడింది: విప్పిచూశాను: మామయ్య నాన్నకు వ్రాసిన ఉత్తరం! అందులో అత్తయ్య ఆరోగ్య పరిస్థితిని గురించి చదివేసరికి, కాగుండె నీరైపోయింది; అంతమంచి అత్తయ్య లేని "ఊళ్ళోఎందుకు? నాకు అత్తయ్యను ఎలాగైనా ప్రతికించుకోవాలి; వెంటనే వెళ్ళి అత్తయ్యని చూడాలని నాహృదయం ఆరాటపడింది! ఈ జీవితాన్ని సేవాధర్మంలో ఆ మధురమూర్తికి అంకితం చేయాలనిపించింది! ఆ తర్వాత కథ నీకు చెప్పనేదే కదా నాన్న! మామయ్యనమను కుంటూరోళ్ళకాళ్ళపీజ! నన్ను వదిలిద్దాం లాలా సేపయినట్లుంది. అధ్యయ్య నా కోసం ఎదురుచూస్తూ వుంటుంది. మరు ఇన్నవలసిన వేళఅయింది " అని నాన్న సుధ చేయిని వదిలించుకొని, కాళ్ళు మెట్లు దిగుతూంటే పద్మ కళ్ళు వెనుకకు తిరుగుతూ వుండటం కలుసుకున్నాయి. సుధాకర్ ఒక వెదినిట్టూర్పు విడిచాడు.

పద్మ నిష్క్రమించిన మెట్లపైపే విలోకిస్తూ. బ్రాంతిలో సుధ చూస్తు న్నాడు. కొంతసేపటికి తేరుకొని, పద్మ సాహసానికి శ్యాగ్గ బుద్ధికి అచ్చరు పడాడు. మామయ్య విరక్తికి అంతా పిన్న సుధాకర్ హృదయం మధన పడింది. పద్మ మనోధైర్యాన్ని ప్రశంశించాడు, సన్మానే! పద్మ సాహసించి ఈ విధంగా ప్రవర్తించకపోయినట్ట యితే, ఆ మెను పద్మనపెళ్ళాడానోళ్ళ, ఏ ఆఫీసుగారికుడబోళ్ళ కట్టిపెట్టేవారు మట్లి పు పులాటి తన పద్మ జీవితాన్ని ఏ రౌర్యాగ్యునికో అర్పణ కావడమా? అది జరుగకూడానికి వీలులేదు, గొప్ప గడడం తప్పినది! ఎదిగిన పిల్ల, వయస్సు వచ్చిన కన్య ఇష్టా, యిష్టాలు. అభి రుచులు గుర్తించకుండా, వారికి కూడా మనసూ, వలపూ వుంటుందని గ్రహించ కుండా, నిరంకుశులవలె బలవంతాన ఇష్టంలేని పెళ్ళిళ్ళు ఎందుకు చెయ్యాలి ను ధా కర్ కలలు చెదరిపోలేదు. ఆశాజీవి అశాశ్వతం అలలలోకి ఎగరాలని ఆత్మబలంతో వున్నాడు! కలలు నిజమయ్యే సమయం త్వరలో జనన్నమౌతుంది అనే ధైర్యం కలిగింది. తన హృదయ సీతిసంతరించుకొన్న సుందర చిత్రం పద్మ! అమె యెడలగల ప్రగాఢమైన ప్రేమాను బంధం శాశ్వతంగా నిలచిపోయి ది! మూలపడిన భగ్నవీణ